www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## కేసీఆర్ ను కోరుకుంటున్న సబ్బండ వర్గాలు..



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 02 | ఆదివారం | 27 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## సీతమ్మసాగర్‌కు కేంద్రం
# అనుమతిపై మంత్రి రియాక్షన్



తొలిఅడుగు, హైదరాబాద్ : సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్

2

# కశ్మీర్ అంశంపై ట్రంప్ స్పందన

**ఇరు దేశాలు ఏదో ఒక పరిష్కారం కనుగొంటాయని ఆశాభావం**



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్ దేశాలు కశ్మీర్ విషయంలో 1,000 ఏళ్లుగా కొట్టుకుంటూనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో ఏకంగా 1,500 ఏళ్లుగా ఉద్రిక్తతలు నెలకొని ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆయన మాటలపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర విస్మయం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియల కార్యక్రమానికి వాటికన్‌కు బయలుదేరే ముందు ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్-పాక్ సంబంధాలపై స్పందిస్తూ, తనకు

2

## గగనతలం
# మూసివేసిన పాక్




- భారత విమానాలకు పాకిస్థాన్ గగనతలం మూసివేత
- ఉత్తర భారతదేశం నుంచి పశ్చిమ దేశాలకు వెళ్లే విమానాలపై ప్రభావం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత విమానాలకు పాకిస్థాన్ తమ గగనతలాన్ని మూసివేయడంతో విమానయాన రంగంపై, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి పశ్చిమ దేశాలకు వెళ్లే

2



## సింధూ బంద్‌తో
# పాక్ పతనం

- పాకిస్తాన్ ఎడారిగా మారడం ఖాయం..
- పాకిస్తాన్ దేశానికి సింధు నదీ జలాలే ప్రధాన వనరు
- సింధూ నదీ జలాల ఒప్పందం రద్దులో పాకిస్తాన్‌కు భారీ నష్టం జరగనుంది. పంటల దిగుబడి తగ్గుతుంది. జల విద్యుత్ తగ్గి.. థర్మల్ విద్యుత్ తయారీపై ఖర్చు పెరుగుతుంది.

తొలిఅడుగు, హైదరాబాద్ : జమ్మూ కశ్మీర్ టెర్రర్ అటాక్‌తో భారత్ పాకిస్తాన్‌తో ఉన్న సింధూ నది జలాల ఒప్పందం రద్దు చేసింది. ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం 1960 నుంచి వస్తోంది.రెండు దేశాల మధ్య 3 యుద్ధాలు వచ్చానా.. సింధూ నది జలాల ఒప్పందం కొనసాగింది. అయితే ఒప్పందాన్ని ఉన్నపలంగా ఒక దేశ నిర్ణయంతో రద్దు చేయడం కూదరని కూడా ఆ ఒప్పందంలో ఉంది.కానీ పహల్గామ్ ఉగ్రదాడితో ఈ ఒప్పందం నుంచి భారత్ వైదొలింది.ఈ ఒప్పందం ప్రకారం..తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్‌లపై భారతదేశానికి ప్రత్యేక నియంత్రణ లభించింది. అయితే పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్‌లపై పాకిస్తాన్‌కు హక్కులు ఇవ్వబడ్డాయి.సింధూ నదీ జలాల ఒప్పంద రద్దు తర్వాత రెండు దేశాల సింధు జలాల కమిషనర్ల

2

## భారీ కుట్రను భగ్నం చేసిన
# భద్రతా దళాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం నిరంతరం వేట కొనసాగిస్తున్నాయి. ఇంతలో, భద్రతా దళాలు మాచిల్ సెక్టార్‌లోని ఉగ్రవాద రహస్య

2

## పాక్‌కు భారత
# ఆర్మీ స్ట్రాంగ్ మెసేజ్



**భారత్ - పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : పెహల్‌గామ్ ఉగ్రదాడి తో భారత్ - పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత ఆర్మీ బలమైన సందేశాన్ని పంపింది.

2

## భారీ అగ్నిప్రమాదం..
# 400 గుడిసెలు దగ్ధం



తొలిఅడుగు, హైదరాబాద్ : హయత్‌నగర్ కుంట్లూరులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. రావి నారాయణ రెడ్డి నగర్‌లో పేదల గుడిసెలకు మంటలు అంటుకున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్నాయి. మంటలు భారీగా ఎగసిపడటంతో స్థానిక ప్రజలు భయంతో తమ తమ గుడిసెల్లోంచి బయటకు పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. 4 ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. సిలిండర్లు పేలడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు

2

## మిగతా ఆరుగురు
# జాడ ఎక్కడ..?





**టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలిక బ్రేక్..**

తొలిఅడుగు, నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట టన్నెల్ లో ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఘోర ప్రమాదం సంభవించింది. టన్నెల్ లో మిషన్ తో సొరంగం తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారిగా పై కప్పు కూలింది. షీర్ జోన్ కావడంతో మిషన్ అమర్చుతున్న సెగ్మెంట్ లు కూలీ మిషన్ మీద పడిపోయాయి. పై నుంచి బలంగ పడిన భారీ బండరాళ్లు, పెద్ద మొత్తంలో మట్టి, బురద 120 మీటర్ల మిషన్ ను చెల్లాచెదురు చేశాయి.

2


## ఎస్సీ వర్గీకరణ చట్టం చెల్లదు



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో మరో రెండు పిటిషన్‌లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు సూచించిన విధంగా సంపన్న శ్రేణి నిబంధనను అమలు చేయలేదని పేర్కొంటూ ఇప్పటికే పిటిషన్ దాఖలయింది. దానికి తోడుగా.. చట్టబద్ధమైన డేటా ఏదీ లేకుండా ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా చేపట్టిన వర్గీకరణ చెల్లదని పేర్కొంటూ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, ఎస్సీ ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు గడ్డం శంకర్ రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై

2

## మధ్యలో వచ్చేసిన మరో
# ముస్లిం దేశం!



2

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ మధ్య దౌత్య, సైనిక ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకుంటుండగా, ఇరాన్

# రైతు సంక్షేమానికి... కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- గజ్వేల్ డివిజన్ కు 14 రోటోవేటర్లు మంజూరి
- 50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు పంపిణీ
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు నర్సారెడ్డి,
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 26 : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, వూదే%శీ% శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న గజ్వేల్ షీటీమ్ బృందం

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 26 : గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మహేష్ ఉన్నారు.




- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన మంగళంపల్లి రాజు

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 26 : సే నో టు డ్రగ్స్.. నో టు బెట్టింగ్ నినాదంతో జనగామ జిల్లాలో ఎర్త్ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 30వ తేదీ నుండి స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్ లో నిర్వహిస్తుంది. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా రూ. 10000/– ప్రథమ బహుమతి, రూ. 5000/– ద్వితీయ బహుమతి ఇవ్వబడుతుంది. కావున ఈ కార్యక్రమం పోస్టర్ట్ ను జనగామ మండలం చౌదారం గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎర్త్ ఫౌండేషన్ సేవలను గ్రామాభివృద్ధికోసం ఉపయోగించుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు యాసరపు కర్ణాకర్, చౌదరం గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, గ్రామ యువత, ఎర్త్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..



# పహాల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ కవులు కళాకారుల కొవ్వొత్తుల ర్యాలీ

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 26 : పహాల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక ఆద్వర్యంలో శనివారం జనగామ అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాద దాడులు అమానుషమైన చర్య అని, ఈ సంఘటన యావత్తూ ప్రపంచాన్ని కదిలింపజేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, జి.వై.గిరి పౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం, పానుగంటి రామమూర్తి, అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సొమనర్సింహచారి, అంబాల శివనాద్ గౌడ్, గొలుసుల నర్సయ్య, కవి హృదయం సాహిత్య వేదిక, పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం నక్క సురేష్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, గూటం రమేష్ , మల్యాల జనార్ధన చారి,
జెఎస్ కె ట్యూన్స్, చిలుమోజు సాయికిరణ్,వర్కింగ్ కమిటీ మెంబర్ రంగరాజు ప్రసాద్, టిపా సంస్థ అధ్యక్షుడు తొలుపునూరి రామచంద్రం, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.








# జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా తోట స్వప్న



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 26 : హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఒడితల ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న నీయమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో జమ్మికుంట మండల అధ్యక్షురాలిగా నియమించినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు నేను నా సాయి శక్తుల పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పూర్తి విశ్వాసంతో తెలియజేస్తున్నా అని తెలిపారు ..

# కెసీఆర్ సైకత శిల్పాన్ని వేయించిన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి..

- బిఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా కెసిఆర్ సైకత శిల్పం..
- అభినంధించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్..




తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కెసీఆర్ మీద అభిమానంతో సైకత శిల్పాన్ని ఒడిశాలోని గోల్డెన్ బీచ్లో రూపొందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి. ఈ సైకత శిల్పంలో కెసీఆర్ మా కోసం నువ్వు నిలబడ్డావు నీకోసం మేము నిలబడతాం అని బీఆర్ఎస్ 25 ఏళ్ల ప్రస్థానానికి సంబంధించిన వివరాలన్నీ పొందుపరిచారు. కెసీఆర్ సైకత శిల్పాని రూపొందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ అభినందించారు. పార్టీ ప్రస్థానాని వివరించేలా సైకత శిల్పం బాగుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. ఒడిశాలోని పూరీ గోల్డెన్ బీచ్లో ప్రముఖ సైకత శిల్పుల ఆధ్వర్యంలో దీనిని రూపొందించడం జరిగిందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి వివరించారు..



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక


# సంపాదకీయం

ప్రసూతి చికిత్స పితామహుడు

డా౹౹ వి.ఎన్.శిరోద్కర్ ప్రపంచవ్యాప్తంగా 'శిరోద్కర్ కుట్టు' కనుగొన్న వ్యక్తిగా ఖ్యాతిగాంచారు. ఆయన మహిళల వ్యాధుల చికిత్సకు ఎంతో దోహదం చేశారు. విఠల్ నగేశ్ శిరోద్కర్ 1899లో గోవాలోని శిరోదా గ్రామంలో జన్మించారు. గ్రామం పేరు మీదనే వారికి ఆ ఇంటి పేరు సంక్రమించింది. హుబ్లీలో విద్యను అభ్యసించి ముంబయిలోని గ్రాంట్ వైద్య కళాశాలలో చేరారు. 1923లో ఎం.బి.బి.ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. గర్భధారణ, ప్రసూతి శాస్త్రంలో స్పెషలైజేషన్‌తో ముంబయి విశ్వవిద్యాలయం నుంచి 1927లో యం.డి. పట్టా పొందారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండు వెళ్ళారు. అక్కడ పని చెయ్యటం ఆయనకు ఎంతగానో తోడ్పడింది. ఆధునిక శస్త్ర చికిత్స విధానాలను అక్కడ నేర్చుకున్నారు. ఎందరో ప్రముఖ వైద్యులను, శాస్త్రజ్ఞులను కలుసుకున్నారు. 1931లో ఎఫ్.ఆర్.సి.ఎస్ (ఇంగ్లాండు) పొందారు. ముంబయిలో జె.జె.ఆసుపత్రులకు గర్భధారణ, స్త్రీల వ్యాధులలో గౌరవ ఆచార్యులుగా నియుక్తులయ్యారు. జె.జె.ఆసుపత్రి చాలా విశిష్టమైనది. 4,000 పడకలతో ప్రపంచంలోని పెద్ద ఆసుపత్రులలో అది ఒకటి. 1,500 పట్టా స్థాయి, 650 పిజి స్థాయి విద్యార్థులు ఉంటారు. అది ఆసియాలో ఆధునిక విద్యకు 175 సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక ప్రాచీన విద్యా సంస్థ. ఇదే సంస్థలో చారిత్రక ఖ్యాతి గాంచిన రాబర్ట్ కాచ్ పనిచేశారు. క్షయ వ్యాధి మీద చేసిన పరిశోధనలకు అతనికి నోబెల్ పురస్కారం లభించింది. మామూలు గర్భసంచిలో గర్భాశయ ముఖ కండరం మూసుకుని ఉంటుంది. బలహీన గర్భాశయంలో గర్భాశయ ముఖద్వారం తెరుచుకుని ఉంటుంది. 1955లో డా౹౹ శిరోద్కర్ గర్భాశయ ముఖానికి శస్త్ర చికిత్స గురించి వివరించారు. కాల పరీక్షకు నిలబడి ఈనాటికీ దీనిని పాటిస్తున్నారు. గర్భాశయ లోపాలను సరిచేయడానికి ప్రత్యేకమైన పరికరాలను రూపొందించారు. దీనికి చాలా మార్పులు చేశారు కానీ అసలు శస్త్ర చికిత్స ఇప్పటికీ అద్వితీయంగా నిలిచి ఉంది. 1951లో పారిస్ లోనూ, 1956లో నేపుల్స్ లోనూ జరిగిన అంతర్జాతీయ సమావేశాలలో తన శస్త్ర చికిత్స గురించి వివరించారు. ఒక హాలీవుడ్ తారకి ఈ పద్ధతితో శస్త్ర చికిత్స సఫలం కావడంతో అతడి ఇటాలియన్ బంధం మరింత బలపడింది. అన్ని రకాల గర్భస్రావాలకు తన శస్త్ర చికిత్స పని చేయదని తెలుసుకోగల సునిశిత బుద్ధి ఆయనది. ఎటువంటి పరిస్థితుల్లో తన శస్త్ర చికిత్స ఉపయోగపడే అవకాశముందో, ఎటువంటి వాటిలో ఉపయోగపడదో స్పష్టంగా విశదీకరించారు. సామాన్యంగా అనిపించే ప్రతిదానిని ప్రశ్నించే తత్వం కలిగిన డా౹౹ శిరోద్కర్‌కు శస్త్ర చికిత్స, దాని వెనక ఉన్న ఆలోచన తట్టి ఉండొచ్చు. ఈ శస్త్ర చికిత్సపై రాసిన పత్రానికి పీఠికలో ఇలా పేర్కొన్నారు "పరిపూర్ణం కాని శస్త్ర చికిత్స పద్ధతుల పట్ల నేను సంతృప్తి చెందేవాడిని కాదు. ఎప్పటి నుంచో వాడుకలో ఉన్న పద్ధతులను మెరుగు పరచడానికి నాకు ఉపాయాలు తడుతూ ఉండేవి."1951 జూన్‌లో ఫ్రెంచి గైనకాలజీ సంఘ రజతోత్సవ ఉత్సవాల్లో, గర్భాశయ ముఖం చుట్టూ మూడు వరుసల కాటన్ పెట్టడానికి శస్త్ర చికిత్స చేసే విధానాన్ని చిత్రాల ద్వారా చూపించారు. ఆ తరువాత కరిగే గుణం ఉన్న కాటన్ ఇందుకు సరైనది కాదని గమనించారు. ఈ పద్ధతిని మార్చి 4-6 నెలల్లో అకారణంగా జరిగే గర్భస్రావాలకు తొడ నుంచి తీసిన నారపట్టి (ఫాసియా లాటా) లినెన్లు ఉపయోగించే శస్త్ర చికిత్సను రూపొందించారు. దీనినే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా "శిరోద్కర్ శస్త్ర చికిత్స"గా పిలుస్తున్నారు. ఇందుకు రాబోయే తరాలు ఎప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటాయి. 1971 మార్చి 7న ప్రొఫెసర్ శిరోద్కర్ ముంబయిలో మరణించారు. ఆయన తల్లి గర్భాశయ ముఖ క్యాన్సర్‌తో మరణించారు. డా౹౹ శిరోద్కర్ కుమారుడు మనోహర్ శిరోద్కర్ ఈ వ్యాధికి ఉన్న వైరల్ కారణాలపై పరిశోధనలు జరిపారు. మొదట్లో ఆయన జాన్ హాప్కిన్స్ ప్రజారోగ్య కళాశాలలో పని చేశారు. క్యాన్సర్ కారకమైన 'రౌస్ సర్కోమా' వైరస్ (మొట్టమొదటగా కనుగొన్న క్యాన్సర్ వైరస్) గురించి పరీక్షలు జరిపారు. తరవాత ఆయన పూనాలోని రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వైరస్ పరిశోధనా కేంద్రంలో పని చేశారు. యువకునిగా ఉన్నప్పుడు మనోహర్ శిరోద్కర్, ప్రఖ్యాతిగాంచిన తన తండ్రి పట్ల ఆరాధన ఉన్నప్పటికీ, వైద్య విద్య పట్ల ఆసక్తి చూపలేదు. 1976లో, మనోహర్, ఆయన భార్య సుధ డా౹౹వి.ఎన్.శిరోద్కర్ జ్ఞాపక పరిశోధన ఫౌండేషన్ ని స్థాపించారు. ఈ సంస్థ మనోహర్ శిరోద్కర్, ఆయన తండ్రి కన్న కలలకు రూపాన్ని ఇచ్చింది. ఈ సంస్థ అట్టడుగు వర్గాలకు చెందిన యువతుల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ పరీక్షలు జరుపుతుంది. వైరల్ వ్యాధులను నయం చేయడానికి కొత్త జైవిక ఏజెంట్లపై పరిశోధనలు చేస్తుంది. విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండటమే కాకుండా, ప్రొ. వి.ఎన్. శిరోద్కర్ విస్తృతంగా రాసేవారు. సాంఘిక వైద్యంలో ఆసక్తి కనపరిచేవారు. గర్భస్రావాలకు సంబంధించిన శాంతీలాల్ షా కమిటీలో ఆయన సభ్యులు. భారత దేశంలో కుటుంబ నియంత్రణ సంస్థను స్థాపించారు. 1971లో భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ బిరుదుతో సత్కరించింది.

## యువజన కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఆర్డీవో, డీఈ మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 26 : ఈ నెల 27-04-2025 రోజున జరుగుతున్నటువంటి బీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి సమావేశానికి ప్రచార నిమిత్తం స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ పట్టణ పరిధిలోని రహదారులపై ఉన్న సిగ్నల్ పాయింట్స్ మరియు యూటర్న్ వద్ద ఏర్పాటుచేసిన కటౌట్ ల వల్ల గ్రామాలకు వెళ్లే రహదారులు మరియు సిగ్నల్ బోర్డ్స్ కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిపై ఆర్డీవో కు ఫిర్యాదు చేయడం జరిగినది మరియు డీఈ కి హుజురాబాద్ పరిధిలోని రోడ్లకు ఇరువైపులా కరెంటు స్తంభాలకు పార్టీపరమైన ఫ్లెక్సీలను తొలగించాలని ఫిర్యాదు చేయడం జరిగింది మరియు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు స్థానిక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ పట్టణ పరిధి నుండి పరకాల క్రాస్ రోడ్ వరకు రహదారులకు ఇరువైపులా గల చెట్లకు %దీ=రా% పార్టీ జరుగుతున్న రజతోత్సవ సభను ప్రచారం చేస్తూ పర్యావరణానికి నష్టం కల్పించే విధంగా మరియు పర్యావరణాన్ని పార్టీ సమావేశానికి వాడుకొని చెట్లకు అన్నిటికీ %దీ=రా% పార్టీకి సంబంధించిన గులాబీ రంగు వేయడం జరిగినది. ఆ రంగులో ఉన్నటువంటి కెమికల్ వల్ల ఆ చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది మరియు హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు మరియు డివైడర్ల పై ఉన్నటువంటి హోర్డింగ్లు మరియు ఫ్లెక్సీలను వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున %మీరూ% కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ తరపున ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్ చల్లూరి విష్ణువర్ధన్ మండల కార్యదర్శి పంజాల రాజు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.





## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు ఫోటోను బహూకరించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ నేత






తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 26 : జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ నేత శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ను హైదరాబాద్ కొంపల్లిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు రాజకీయా విషయాలపై సుదీర్ఘంగా గంటపాటు చర్చించి తన ఫోటోను బహుకరించారు తన ఫోటో చూసి మురిసిపోయిన మైనంపల్లి హనుమంతరావు సిలువేరి శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సేన బీమారం గ్రామంలో నూతన మహిళా కమిటీ ఏర్పాటు




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : భీమారం గ్రామంలో పరుఖ్‌నగర్ మహిళా మండల అధ్యక్షురాలు జలజ గారి సారధ్యంలో నూతన మహిళా కమిటీ ఏర్పాటు సభ విజయవంతంగా జరిగింది. మహిళా శక్తి బలోపేతానికి, గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రను మరింత విస్తరించేందుకు ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, జిల్లా యువత అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు సదర్ శ్రీను, నియోజకవర్గ అధ్యక్షులు శేఖరప్ప, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి గారు హాజరై, కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీకి అభినందనలు తెలిపారు.

అతిథులు మాట్లాడుతూ,"మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు వచ్చి సమాజాన్ని మారుస్తున్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు అవుతున్న మహిళా కమిటీల ద్వారా సేవా కార్యక్రమాలు మరింత పటిష్ఠమవుతాయని, మహిళలకు నాయకత్వ గుణాలు పెంపొందుతాయని" అన్నారు. ఈ సభలో నందిగామ మండల అధ్యక్షులు మారుతి, నాయకురాలు బాలమణి, స్రవంతి, ఇతర మహిళా నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల ఉత్సాహం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా భీమారం గ్రామ మహిళల నూతన శక్తిని ప్రపంచానికి చూపించేందుకు మత్తు స్థాయి ఏర్పడిందని సభ ముగింపులో నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు..

## అర్హులైన పేదలకు ఇళ్లు ఇప్పించండి లేకపోతే పోరాటం తప్పదు..


- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : షాద్‌నగర్ పట్టణంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య గారు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారిని ఉద్దేశించి ఆయన అన్నారు: "పేదల ఆకాంక్షల్ని తక్కువచేసే ప్రయత్నం వద్దు. వెంటనే అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలి. లేకపోతే బీజేపీ పార్టీ స్వయంగా బాధ్యత తీసుకుని, పేదల యొక్క అసలైన లబ్ధిదారుల జాబితా తయారుచేసి, ఇళ్ల పంపిణీ కోసం ప్రజలతో కలిసి ఉద్యమం చేపడుతుంది" అని హెచ్చరించారు. ఇళ్ల పంపిణీని ఆలస్యం చేయడం వల్ల పేదల ఆశలు చెదరిపోతున్నాయని, ప్రభుత్వం నెగ్లిజెన్స్ ఆగడాలను వెంటనే మానుకోవాలని ఆయన తీవ్రంగా విమర్శించారు..

## కెసిఆర్ దత్తతు గ్రామమైన శాలపల్లి ఇందిరానగర్ నుంచి బి ఆర్ స్ రజతోత్సవ సభకు సిద్ధం అవుతున్న ప్రజలు

- కెసిఆర్ దత్తత గ్రామం ఐన శలపల్లి ఇందిరానగర్ గ్రామంలో ముస్తాబు అవుతున్న తెలంగాణ పార్టీ జండాలు
- కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు అంటున్న గ్రామా ప్రజలు
- సభకు పోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులు?
- మల్ల సరే రావాలె కెసిఆర్ ఏ కావాలి తగ్గేదే లేదు అంటున్న పార్టీ యూవనాయకుడు బండి సాయి కృష్ణ , గ్రామా అధ్యక్షుడు తోట సమ్మయ్య
- కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రాసక్తే లేదు సభకు పోవుడే కెసిఆర్ చెప్పేది వినుడే అంటున్న మహిళలు





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 26 : స్థానిక హుజురాబాద్ నియోజకవర్గం లోని శలపల్లి ఇందిరానగర్ గ్రామాన్ని కెసిఆర్ దత్తతు గ్రామా అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంటారు ఎందుకంటే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రతి పథకాన్ని శలపల్లి ఇందిరానగర్ వేదికగా నే ప్రారంభించారు . అ పథకాలలో రైతు బంధు , రైతు భీమా , దళిత బంధు లాంటి పైలోట్ ప్రాజెక్ట్ పథకాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు దీని కరంగా కెసిఆర్ గ్రామమని శలపల్లి ఇందిరానగర్ గ్రామాన్ని పిలుస్తారు అయితే 27 వ తేదీన %దీ=ూ% పార్టీ 25 రజతోత్సవ సభ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నాయకులూ గ్రామా ప్రజలు సభకు వెళ్లవద్దని బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామంలోని ప్రజలు వాపోయారు దీని కరంగా ఎట్లనన్న సభకు మనం పోవాలే కెసిఆర్ చెప్పిన మాటలను మనం వినలే అని ప్రజలు అందరూ చేర్చించుకొని గ్రామా యూనాయకుడు బండి సాయి కృష్ణ మరియు గ్రామా అధ్యక్షులు తోట సమ్మయ్య పార్టీ సీనియర్ నాయకులూ గుట్ల లింగయ్య మా ప్రాణాలు పోయిన సభకు మాత్రం పోవుడి అని గ్రామంలో ని జెండాలను ముస్తాబు చేసుతూ గ్రామా ప్రజలకు దైరేన్ని నింపారు ఈ కార్యక్రంలో సాగర్ , సురేష్ , వంశీ , అఖిల్ ,ప్రవళిక , హేమలత , శ్రీనివాస్ తదితరులు వున్నారు .

## మృతి చెందిన కుటుంబలకు ఆర్థిక సహాయం :



తొలిఅడుగు న్యూస్ ఏప్రిల్ 26 కల్వకుర్తి నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఎక్కయిపల్లి గ్రామంలో ఈర్ల పల్లి రోషమ్మ భర్త బాలయ్య అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా రమావత్ అంజి వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం గ్రామంలో ఎండి ఉస్మాన్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది ఆ కుటుంబాన్ని కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా మూడు కుటుంబాలకు 5000 చొప్పున మూడు కుటుంబాలకు 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆపద వచ్చినా మీ ముందు ఉంటా అధైర్య పడొద్దు దైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎండి మోయిఎన్ ఈర్ల పల్లి సింహాద్రి నవీన్ ఈర్ల పల్లి శ్రీను ఈర్ల పల్లి నరసింహ అశోక్ సురేష్ నేనావత్ మల్లేష్ ఆంజనేయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లంపల్లి గ్రామంలో గావ్ చలో బస్తి చలో

- ముఖ్య అతిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య..
- ప్రధాని మోడీ కి బ్రహ్మరథం కడుతున్న ప్రజలు..
- పాల్గొన్న కక్కునూరు వెంకటేష్ గుప్తా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి..



తొలి అడుగు న్యూస్ – షాద్ నగర్ : ఈ రోజు ఫరూఖ్ నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో గౌన్ చలో బస్తీ చేలో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకుని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉండడం వల్లనే మన దేశం ఎంతో అభివృద్ధి జరుగుతుందని ప్రపంచ దేశాలన్నీ కూడా ఆ నరేంద్ర మోడీ వెంబడి ఉన్నాయని మనకు అందరు మద్దతు తెలిపారని ఇటువంటి ప్రధానమంత్రి ఉండడం మన అదృష్టమే అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం కేంద్రీయలతో నిర్మితమైన గ్రామపంచాయతీ నూతన భవనం లబ్ధిదారుల ఇండ్లను సందర్శించడం జరిగింది సందర్భంగా కక్కు నూరి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల ఆశాజ్యోతి అని అని పేద ప్రజల గురించి ప్రధానమంత్రి యోజన గరీబ్ యోజన, సురక్ష బీమా యోజన , జీవనజ్యోతి యోజన రైతులకు సంవత్సరానికి దేశం మొత్తం రైతు కు 6000 రూ పి ఎం కిసాన్ యోజన ఇస్తున్నారని అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ కురుమయ్య, బూత్ అధ్యక్షుడు కుర్వ రాజు, అజయ్, మ్యాస సురేష్,సారా అంజయ్య గౌడ్, అంబటి శివ కుమార్, నారని శ్రవణ్, నాని, శ్రీశైలం, గణేష్, సురేష్, వాది గోపాల్,ముష్టి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృషికి దక్కిన ఫలితం

- గంజాయి నిర్మూలనలో ఎస్సై విజయలక్ష్మి మార్క్
- రివార్డు తో అభినందించిన డిజిపి
- తెలంగాణ వ్యాప్తంగా **65** మంది పోలీసులు ఎంపిక
- భద్రాద్రి జిల్లా నుంచి **35** మంది పోలీసులు ఎంపిక
- ఎంపికైన వారిలో ఒకే ఒక్క మహిళా పోలీసు అధికారిణి విజయలక్ష్మి



తొలిఅడుగు – ఏప్రిల్ 26 : భద్రాచలం పట్టణంలో ఎస్సై -1 గా విధులు నిర్వహించిన %ఎ%. విజయలక్ష్మికు అరుదైన గౌరవం లభించింది. మూడు రాష్ట్రాలకు అనుబంధమైన భద్రాచలం చెక్ పోస్టు మీదుగా గంజాయి తరలి వెళ్లకుండా అరికట్టడంలో తన ప్రతిభ చాటారు. విజయలక్ష్మి కృషికి గాను పోలీస్ శాఖ డిజిపి రివార్డుతో అభినందించారు. రివార్డుకు మొత్తం 65 మంది పోలీసు అధికారులు ఎంపికవగా.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 35 మంది పోలీసు అధికారులు ఎంపికయ్యారు. అందులో కేవలం ఒకే ఒక్క మహిళ పోలీస్ అధికారిణి విజయలక్ష్మి మాత్రమే ఉండడం విశేషం.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# క్రేజీ కలయిక రామ్ కోసం ఉపేంద్ర ?

తొలిఅడుగు వరస ఫ్లాపులతో సతమతమవుతున్న ఎనర్జిటిక్ స్టార్ రామ్ ఆశలన్నీ ఇప్పుడు రాబోయే సినిమా మీదే ఉన్నాయి. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ మహేష్ బాబు దర్శకత్వంలో రూపొందుతున్న క్రేజీ ఎంటర్ టైనర్ షూటింగ్ ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్విఘ్నంగా జరిగిపోతోంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పెద్ద బడ్జెట్ తో నిర్మిస్తోంది. 'ఆంధ్రా కింగ్ తాలూకా' టైటిల్ ప్రచారంలో ఉంది కానీ యూనిట్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. మే 15 రామ్ పుట్టినరోజు రాబోతున్న నేపథ్యంలో టీజర్ తో పాటు పేరుని ప్రకటించాలా వద్దానే మీమాంస కొనసాగుతోంది.ఇదిలా ఉండగా ఇందులో ఒక కీలకమైన పాత్ర కోసం సీనియర్ హీరో అవసరం ఉందనేది ముందు నుంచి ప్రచారంలో ఉన్న లీక్. తొలుత మోహన్ లాల్ అనుకుని కథ కూడా వినిపించారట. ఆయన సానుకూలంగా స్పందించినట్టు టాక్ వచ్చింది. కానీ తర్వాత ఏవో కారణాల వల్ల లాలెట్టన్ బదులు ఉపేంద్రతో సంప్రదింపులు జరుపుతున్నట్టు లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ స్టోరీకి సంబంధించి డిస్కషన్స్ చేసినట్టు తెలిసింది. ఈ మధ్య తన పాత్రకు ప్రాధాన్యం ఉందని తెలిస్తే క్యామియోలు చేయడానికి ఉపేంద్ర వెనుకాడటం లేదు. రజనీకాంత్ కూలి, శివరాజ్ కుమార్ 45 అందుకే ఒప్పుకున్నారు. ఉపేంద్ర తెలుగు స్ట్రెయిట్ సినిమా చివరిసారి చేసింది వరుణ్ తేజ్ గనిలో. అది డిజాస్టర్ కావడంతో ప్రేక్షకులకు గుర్తు లేకుండా పోయింది. ఇప్పుడు రామ్ తో కనక జట్టుకడితే మంచి కాంబో అవుతుంది.

# అందాలతో సెగలు పుట్టిస్తున్న హన్సిక..మతిపోగొడుతుందిగా..



తొలిఅడుగు దేశ ముదురు సినిమాతో యూత్ ఫేవరెట్ క్రష్ అయిపోయిన బ్యూటీ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒకప్పుడు వరస సినిమాలతో సందడి చేసిన ఈ బ్యూటీ ప్రస్తుతం బుల్లితెరపై పలు షోలలో జడ్జిగా చేస్తూ తన అభిమానులను ఎంర్టైన్ చేస్తుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు, అదిరిపోయే లుక్ లో తమ అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. అందాల ముద్దుగుమ్మ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో యూత్ ను మాయ చేసింది ఈ చిన్నది. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి పలు సినిమాల్లో నటించి అందరిచేత మన్ననలు పొందింది. బాలీవుడ్ లో హృతిక్ రోషన్ సినిమాలో తన నటన, గ్లామర్ తో అందరినీ ఆకట్టుకుంది.తర్వాత అల్లు అర్జున్ నటించిన దేశముదురు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో ఈ అమ్మడు అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారనే చెప్పాలి. దేశముదురు సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు క్యూ కట్టాయి. వరసగా సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అతి తక్కువ సమయంలోనే తన నటనతో, అందంతో క్రేజీ బ్యూటీగా మంచి ఫేమ్ సంపాదించుకుంది. తెలుగులోనే కాకుండా, తమిళం, హిందీ, కన్నడ వంటి భాషల్లో నటించి మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. తర్వాత కొన్ని రోజుల పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది మళ్లీ బుల్లితెరపై కనిపించి సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు గోల్డ్ కలర్ డ్రెస్ లో తన హాట్ అందాలతో కుర్రకారును మాయ చేస్తుంది. స్టైలిష్ లుక్ లో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# సమంత మాటల్లో అతడి గొప్పదనం



తొలిఅడుగు
సమంత వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని ఉండొచ్చు. కొన్నేళ్లుగా ఆమె ఫిలిం కెరీర్ కూడా డౌన్ అయిపోయి ఉండొచ్చు. కానీ ఇండస్ట్రీలో ఆమెకు కొందరు గట్టి ఫ్రెండ్స్ ఉన్నారు. ఎలాంటి సమయంలో అయినా ఆమె కోసం వాళ్లు నిలబడతారు. ఓవైపు నాగచైతన్య నుంచి విడాకులు.. మరోవైపు మయోసైటిస్‌తో పోరాటం.. ఇలా సమంత వ్యక్తిగత జీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నపుడు ఆ స్నేహితులే ఆమెకు అండగా నిలిచారు. అలాంటి స్నేహితుల్లో రాహుల్ రవీంద్రన్ ఒకడు. గాయని చిన్మయి సమంతకు క్లోజ్ ఫ్రెండ్ అన్న సంగతి తెలిసిందే.చిన్మయిని పెళ్లాడిన రాహుల్ సైతం సమంతకు క్లోజే. వీళ్లిద్దరూ కలిసి కొన్ని చిత్రాలకు పని చేశారు కూడా. రాహుల్ తన కోసం ఎంత బలంగా నిలబడతాడో చెన్నైలో జరిగిన ఒక అవార్డుల వేడుకలో ప్రత్యేకంగా ప్రస్తావించింది సమంత. "నాకు ఆరోగ్యం బాగా లేనపుడు రాహుల్ నా వెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. అతను నాకు నా స్నేహితుడా.. సోదరుడా.. కుటుంబ సభ్యుడా.. రక్త సంబంధీకుడా అన్నది చెప్పలేను" అని సమంత చెప్పుకొచ్చింది. ఈ వేడుకలో రాహుల్ సైతం పాల్గొన్నాడు. సోషల్ మీడియాలో సమంత మీద జరిగే ట్రోలింగ్‌ను తిప్పి కొట్టడంలో చిన్మయి, రాహుల్ ముందుంటారన్న సంగతి తెలిసిందే.



# సహనానికి పరీక్ష పెట్టే వజ్రాల దొంగ

తొలిఅడుగు థియేటర్ రిలీజ్ కావాల్సినంత బిల్డప్ ఉన్న సినిమా ఓటిటిలో వస్తే అంతకంటే ఫ్యాన్స్ కోరుకునేది ఏముంటుంది. అందులోనూ ఫైటర్ దర్శకుడు సిద్దార్థ్ ఆనంద్ ప్రొడక్షన్ అంటే ఎక్స్ పెక్టేషన్లు ఓ రేంజ్ లో ఉంటాయి. సైఫ్ అలీ ఖాన్ జ్యువెల్ థీఫ్ మీద అలాంటి అంచనాలే నెలకొన్నాయి. పాతాల్ లోక్ ఫేమ్ జయదీప్ అహ్లావత్ మరో ప్రధాన పోషించిన ఈ హీస్ట్ డ్రామా తాజాగా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చింది. దీనికి రాబీ గ్రేవాల్, కూకీ గులాటి సంయుక్తంగా దర్శకత్వం వహించారు. బడ్జెట్ భారీగానే ఖర్చు పెట్టారు. అయితే విడుదలైన కొద్ది గంటల్లోనే జ్యువెల్ థీఫ్ చూసిన అభిమానులు తలంటడం మొదలుపెట్టారు. ఎందుకయ్యా అంటే కంటెంట్ అంత అత్తెసరుగా ఉంది కాబట్టి. ముందు కథేంటో చూద్దాం. వజ్రాల దొంగగా పేరొందిన రెహాన్ రాయ్ (సైఫ్ అలీ ఖాన్) ప్రపంచమంతా చక్కర్లు కొడుతూ ఉంటాడు. బయటికి పెద్ద మనిషిలా కనిపించే రంజన్ (ప్రదీప్ అహ్లావత్) వల్ల రెహాన్ తండ్రి సమస్యలో ఇరుక్కుంటాడు. ఆయన్ని బయట పడేసేందుకు ముంబై మ్యూజియంలో ఉన్న 500 వందల కోట్ల డైమండ్ దొంగతనం ఒప్పుకుంటాడు. టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ విక్రమ్ (కునాల్ కపూర్) నుంచి తప్పించుకుని ఈ మిషన్ ని రెహాన్ ఎలా పూర్తి చేశాడనేది అసలు స్టోరీ. ఎప్పుడో ఎనభై తొంభై దశకం నాటి స్టోరీలా అనిపిస్తుంది కదూ. ట్రీట్ మెంట్ కూడా అలాగే ఉంటుంది. దేవానంద్ క్లాసిక్ టైటిల్ పెట్టుకున్నా క్యాస్టింగ్ కు తగ్గ సెటప్, ఖర్చు సినిమాలో లేకపోవడంతో పాటు రొటీన్ అనిపించే కథనంతో జ్యువెల్ థీఫ్ ఓపికకు పెద్ద పరీక్ష పెడుతుంది.

# జ్వెరెవ్, స్వైటెక్ ముందంజ

తొలిఅడుగు ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ ముంగిట.. మాడ్రిడ్ ఓపెన్ మట్టికోర్టు టెన్నిస్ అగ్రశ్రేణి క్రీడాకారులు దూసుకెళ్తున్నారు. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) అలవోక విజయంతో ముందంజ వేయగా.. మహిళల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరేట్ ఇగా స్వైటెక్ (పోలాండ్) వరుసగా రెండో విజయం నమోదు చేసింది. స్పెయిన్ ఆటగాడు రాబర్టో బటిస్టా ఆగట్‌పై అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-2, 6-2తో వరుస సెట్లలో గెలుపొందాడు. 10 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన జ్వెరెవ్.. రాబర్టోను చిత్తు చేశాడు. రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్‌కు వాకోవర్ లభించింది. క్రోయేషియా ఆటగాడు లాస్లో ఫిట్‌నెస్ సమస్యలతో తప్పుకున్నాడు. మూడో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్ 6-1, 6-4తో క్రిస్టోఫర్ (ఆస్ట్రేలియా)పై ఏకపక్ష విజయం సాధించాడు. 5 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో టేలర్ ఫ్రిట్జ్ అదరగొట్టాడు. గేల్ మోన్‌ఫిల్స్ సైతం వాకోవర్ ఇవ్వగా.. అంద్రీ రూబ్లెవ్ ముందంజ వేశాడు. మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ ఇగా స్వైటెక్ 4-6, 6-4, 6-2తో మూడు సెట్ల మ్యాచ్‌లో ఎలాపై పైచేయి సాధించింది. తొలి సెట్లో ఓడిన స్వైటెక్.. ఆ తర్వాత వరుస సెట్లలో పుంజుకుంది. అమెరికా క్రీడాకారిణి కొకో గాఫ్ 0-6, 6-2, 7-5తో, మడిసన్ కీస్ 6-4, 6-3తో మెరుపు విజయాలు నమోదు చేశారు. ఆరో సీడ్ జాస్మిన్ పావొలిన్ 6-1, 6-2తో బౌల్టర్‌పై వరుస సెట్లలో విజయం సాధించింది.



# అమ్మాయిలు.. రాణించండి

తొలిఅడుగు ఎఫ్ఐహెచ్ హాకీ లీగ్ స్వదేశీ అంచె పోటీల్లో మిశ్రమ ఫలితాలు సాధించిన హాకీ ఇండియా మహిళల జట్టు.. కంగారూ గడ్డపై కఠిన సవాల్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచుల సిరీస్‌లో పోటీపడేందుకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన సలీమ టెటె సేన నేడు ఆస్ట్రేలియా-ఏతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. శని, ఆదివారాల్లో ఆసీస్-ఏతో తలపడనున్న భారత్.. ఆ తర్వాత కంగారూ సీనియర్ జట్టుతో ఢకొట్టెనుంది. పెర్త్ హాకీ స్టేడియం భారత్, ఆసీస్ సవాల్‌కు వేదిక కానుంది. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో మిశ్రమ ఫలితాలు వచ్చినా.. వరల్డ్ నం.1 నెదర్లాండ్స్‌పై షూటౌట్‌లో విజయం సాధించటం భారత మహిళల జట్టులో ఆత్మ విశ్వాసం రెట్టింపు చేసింది. 26 మందితో ఆసీస్ వెళ్లిన సలీమ సేన.. సిరీస్ విజయమే లక్ష్యంగా ఆడనుంది. కెప్టెన్ సలీమ టెటె, వైస్ కెప్టెన్ నవనీత్ కౌర్‌లు జట్టును ముందుండి నడిపించనున్నారు. యంగ్ డ్రాగ్‌ఫ్లికర్ దీపిక, ఉదిత సింగ్‌లపై ప్రధానంగా ఫోకస్ ఉండనుంది. భారత గోల్స్ వేటలో దీపిక, ఉదితలు కీలక పాత్ర పోషించనున్నారు. సీనియర్ గోల్ కీపర్ సవిత కెరీర్ 300వ మ్యాచ్ ఆడనుంది. ప్రత్యర్థిని నిలువరించటంలో సవిత అనుభవం భారత్‌కు ఉపయుక్తం కానుంది. తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చిన జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మినా కుజుర్, పూజ యాదవ్, మహిమ టెటెలు ఈ సిరీస్‌లో అరంగ్రేటం చేసే అవకాశాలు ఉన్నాయి.



# చెన్నైపై సన్‌రైజర్స్ మెరుపు విజయం

తొలిఅడుగు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్18లో మూడో విజయం సాధించింది. పేలవ ఫామ్‌లో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్‌పై శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 155 పరుగుల స్వల్ప ఛేదనలో ఇషాన్ కిషన్ (44), నితీశ్ కుమార్ రెడ్డి (00) మెరువగా.. హర్షల్ పటేల్ (4/28) నాలుగు వికెట్ల ప్రదర్శనతో చెన్నై సూపర్‌కింగ్స్ తొలుత 154 పరుగులకు కుప్పకూలింది. ఈ విజయంతో ప్లేఆఫ్ ఆశలను హైదరాబాద్ సజీవంగా నిలుపుకొంది. అయితే తరువాత అన్ని మ్యాచ్‌ల్లోనూ హైదరాబాద్ విజయం సాధించాలి. కాగా, చెపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ విజయం సాధించడం ఇదే మొదటి సారి. ఐపిఎల్ చరిత్రలో తొలిసారి ఇక్కడ సూపర్‌కింగ్స్‌పై విజయం సాధించింది. 155 పరుగుల ఊరించే లక్ష్యాన్ని 18.4 ఓవర్లలోనే ఛేదించింది. ఇషాన్ కిషన్ (44, 34 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్ నమోదు చేయగా.. కామిందు మెండిస్ (32 నాటౌట్, 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్, 13 బంతుల్లో 2 ఫోర్లు) ఆరో వికెట్‌కు అజేయంగా 31 బంతుల్లోనే 49 పరుగులు జోడించారు. సన్‌రైజర్స్‌కు సీజన్లో మూడో విజయం అందించారు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), ట్రావిశ్ హెడ్ (19, 16 బంతుల్లో 4 ఫోర్లు) సహా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ (7, 8 బంతుల్లో 1 ఫోర్) నిరాశపరిచాడు. అనికెత్ వర్మ (19, 19 బంతుల్లో 2 సిక్స్‌లు) మంచి ఆరంభం అందుకున్నా.. ఆఖరు వరకు వికెట్ నిలుపుకోలేదు. సూపర్‌కింగ్స్ బౌలర్లలో స్పిన్నర్ నూర్ అహ్మద్ (2/42) కీలక వికెట్లతో ఆతిథ్య జట్టును రేసులో నిలిపినా.. స్వల్ప స్కోరును కాపాడుకునే క్రమంలో 15 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో కోల్పోవటం చెన్నైకి దెబ్బతీసింది. అంతకుముందు, హర్షల్ పటేల్ (4/28) నాలుగు వికెట్లతో విజృంభించగా చెన్నై సూపర్‌కింగ్స్ 19.5 ఓవర్లలో 154 పరుగులకు కుప్పకూలింది. డెవాల్డ్ బ్రెవిస్ (42, 25 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఆయుశ్ మాత్రె (30, 19 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. షేక్ రషీద్ (0), శామ్ కరణ్ (9), శివం దూబె (12), ఎం.ఎస్ ధోని (6) నిరాశపరిచారు. ఈ సీజన్లో చెపాక్‌లో చెన్నైకి ఇది నాల్గో పరాజయం.




# ఏడాదికే కెరీర్ క్లోజ్



తొలిఅడుగు

భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి కీలక సలహా ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత ఐపీఎల్ (ఘ్రూా) 2025లో అరంగేట్రంతో అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. తన ఐపీఎల్ కెరీర్‌లోని మొదటి బంతికే సిక్స్ కొట్టడంతో టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. ఘ్రూా 2025 మెగా వేలంలో వైభవ్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లు చెల్లించి జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అతి చిన్న వయసులోనే ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ 14 ఏళ్ల బాలుడు టీం ఇండియా స్టార్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ బంతిని సిక్స్ కొట్టడం ద్వారా తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. చాలా మంది భారత దిగ్గజాలు ఈ చిన్నోడిపై ప్రశంసలు కురిపించాడు. చాలామంది అతన్ని టీం ఇండియా తదుపరి సూపర్ స్టార్ అని కూడా పిలుస్తున్నారు. అయితే, ఇప్పుడు దిగ్గజ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అతనికి ఒక కీలక సలహా ఇచ్చాడు. ఇది అతనికి ప్రారంభం మాత్రమే అంటూ సెహ్వాగ్ వైభవ్‌కు సలహా ఇచ్చాడు. ఈ ప్రారంభంతో వైభవ్ సంతోషంగా ఉండకూడదని అభిప్రాయపడ్డాడు. అతను ఎక్కువ కాలం ఆడాలని లక్ష్యంగా పెట్టుకోవాలంటూ సూచించాడు. ఇటీవల, క్రిక్‌బజ్‌లో మాట్లాడిన సెహ్వాగ్, 'మంచి ప్రదర్శనకు ప్రశంసలు అందుకుంటారని, బాగా రాణించనందుకు విమర్శలు వస్తాయని తెలుసుకోవాలి. మైదానంలోకి ప్రవేశిస్తే, ఎంతో కంట్రోల్‌గా ఉండాలి. ఒకటి లేదా రెండు మ్యాచ్‌లతో కీర్తి పొందిన చాలా మంది ఆటగాళ్లను నేను చూశాను. అప్పుడే వారంతా స్టార్ ప్లేయర్‌లు అయ్యారని భావిస్తే, అంతకన్నా పొరపాటు ఉండదు' అంటూ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ నుంచి నేర్చుకోవాలని సెహ్వాగ్ వైభవ్‌ను కోరాడు. 'విరాట్ కోహ్లీని చూడు' అంటూ చెప్పుకొచ్చాడు. 'కోహ్లీ 19 సంవత్సరాల వయసులో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు 18 సీజన్లుగా ఆడుతున్నాడు. వైభవ్ ఈ లక్ష్యాన్ని మనసులో ఉంచుకోవాలి. కానీ, అతను తన మొదటి బంతికి సిక్స్ కొట్టి కోటి రూపాయలు సంపాదించడం వల్లే ఈ స్థానాన్ని సాధించానని అనుకుంటే, బహుశా అతను తరువాతి సీజన్‌లో ఆడలేకపోవచ్చు' అని హెచ్చరించాడు.